తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
20 మార్చి 2026
పేజీలు : 8

# రేపే రంజాన్ పండుగ

## ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలకు దేవరకొండ సిద్ధం..



**దేవరకొండ, మార్చి 19(జనంసాక్షి)** రంజాన్ పండుగ పురస్కరించుకొని స్థానిక ఈద్గా లో జరిగే ఈద్ ఉల్ ఫీతర్ ప్రత్యేక ప్రార్ధనల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఈద్గా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ అజీమోద్దీన్, యండి ఇలియాస్ పటేల్ లు పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద ఉదయం 9:30 గంటలకు ప్రత్యేక ప్రార్ధనలు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఖతిబ్ – ఏ – ఈద్గా గా ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి గారు వ్యవరిస్తారని పేర్కొన్నారు. ఈద్గా కు వచ్చే వారు తమ వెంట జానిమాజ్ తీసుకోరావాలని ఈ సందర్భంగా కమిటీ కోరింది. దాదాపు 5 వేల మందికి సరిపడే విధంగా త్రాగునిరు, వజూ నీరు, తో పాటు టెంట్ లు ఏర్పాటు చేశామన్నారు. అదేవిదంగా వయో వృద్ధుల నమాజ్ కోసం కుర్చీల ద్వారా ప్రత్యేక స్థలం కేటాయించమన్నారు. ఈద్గా వద్ద పార్కింగ్ కొరకు నాలుగు చోట్ల స్థలం కేటాయించడం జరిగిందని , అందులోనే తమ యొక్క వాహనాలను పార్క్ చేసుకోవాలని, బందోబస్త్ లో ఉన్న పోలీసులకు సహకరించాలని ఈద్గాకమిటీ కోరింది.

ఎండ తీవ్రత కారణంగా ఈద్గా ప్రాంగణం లో రెండు అంబులెన్సు అందుబాటులో ఉంటాయన్నారు, అత్యవసర పరిస్థితిల్లో ఎవరైనా సరే వాటిని వినియోగించు కోవాలని కమిటీ తెలిపింది. వృద్ధులు, వికలాంగులు మరియు ఈద్గా లో నమాజ్ అందని వారికీ జామియా మస్జీద్ లో 10 : 00 గంటలకు నమాజ్ ఏర్పాటు చేశామన్నారు. పండుగ రోజు ఒకవేళ వర్షం వస్తే నగరంలోని మక్కా మస్జీద్, ఆఖ్సా మస్జీద్, జామియా మస్జీద్, మరియు ఖుతుబ్ షాహీ మస్జీద్ లో 10:00 గంటలకు నమాజ్ జరుగుతుందన్నారు. ఈ సమావేశం లో గౌరవ అధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, అబ్దుల్ ఖదీర్, యండి ఖుద్రతుల్లా, ఖాజా మైనోద్దీన్, షబ్బీర్, సయ్యద్ దస్తగిర్, యండి సలీమ్, ఎండి షకీల్, ఎస్ కె బురాన్, యండి ముజీబ్, మహ్మద్ అఫ్రోజ్, జాఫర్ ఖాన్, ఇల్యాస్ బాబా, యండి ఖైసర్, హామీద్, షఫీ ఉల్లా, ఇస్మాయిల్ అజ్మత్, జాకిర్, ఖాజా, మంజూర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**సూర్యాపేట (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజారులో గల శ్రీవేదాంత భజన మందిరం 74వ వార్షికోత్సవం, శ్రీరామనవమి నవరాత్రి ఉత్సవాలను ఉగాది పండుగ రోజున గురువారం ఉదయం కలశ పూజతో ప్రారంభించారు. వనమా ఆనంద్ సుభాషిణి దంపతులు కలశ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందిర కమిటీ చైర్మన్ రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రధాన అర్చకులు దరూరి సింగరాచార్యులు మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ వరకు అత్యంత వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 22న సాయంత్రం 6 గంటలకు ప్రముఖ ప్రవచనకర్త ఆధ్యాత్మికవేత్త గరికపాటి నరసింహారావు ప్రసంగం ఉంటుందని తెలిపారు. శ్రీరామనవమి రోజున స్వామివారి కళ్యాణోత్సవంను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి కోశాధికారి సోమా అశోక్, సహాయ కార్యదర్శి సోమ సుమన్, శీలా శంకర్, ఓరుగంటి అశోక్ , గిరి స్వామి, కొత్తూరు స్వామి, దినేష్ , ఆలయ అర్చకులు దరూరి రాఘవచార్యులు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయం నల్లగొండ లో అడ్మిషన్లు కు నోటిఫికేషన్ జారీ



వార్తా మెయిన్ పేజీలో

# ఆర్ వో ప్లాంట్ కు మరమ్మతులు చేపించి ప్రజలకు అందుబాటులో తెచ్చిన సర్పంచ్ శ్రీశైలం యాదవ్

**నాంపల్లి, మార్చి 19 (జనంసాక్షి)** మండలంలోని తుంగపాడు గ్రామపంచాయతీ పరిధిలో గతంలో ఆర్ వో ప్లాంట్ ప్రజల మంచినీటి అవసరాల కోసం ఉపయోగంలో ఉండేది, కానీ కొద్ది కాలంగా ప్లాంట్ చెడిపోవడంతో నిరుపయోగంగా ఉంది. ఈ విషయం మీద నూతనంగా ఎన్నిక అయిన గ్రామ సర్పంచ్ కడారి శ్రీశైలం యాదవ్ ప్రత్యేక దృష్టి సారించి,ఎండాకాలంలో ప్రజలకి మంచి నీటి ఇబ్బందులు ఉండకూడదు అని మరమ్మతులు జరిపించి ఉగాది పండుగ సందర్భంగా ప్లాంట్ ను మళ్లీ ప్రారంభించి ప్రజలకి అందుబాటులోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.




# భువనగిరిలో ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం



**భువనగిరి టౌన్, మార్చి 19 (జనంసాక్షి)** ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం?2026 బహుమతి ప్రదానోత్సవ సభను విజయవంతం చేసేందుకు భువనగిరిలో ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సభ ప్రాంగణాన్ని మహోత్సవ నిర్వాహకులు, బీజేపీ నాయకులు పరిశీలించారు. భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ కో–ఆర్గనైజర్ పడమటి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గంలో నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం మార్చి 22, ఆదివారం సాయంత్రం 4 గంటలకు భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతుందని తెలిపారు. ఈ సభకు తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరవుతారని, కేంద్ర సహాయ మంత్రి బి.ఎల్. వర్మ, ఎంపీ డా. కె. లక్ష్మణ్, ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌తో పాటు పలువురు క్రీడాకారులు పాల్గొంటారని వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి క్రీడాకారులు, యువత, విద్యావేత్తలు, సేవా సంస్థలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ కో–ఆర్గనైజర్ పట్నం కపిల్, పట్టణ ఆర్గనైజర్ కట్టమోజు ఉష కిరణ్‌తో పాటు బీజేపీ నాయకులు నార్ల నర్సింగ్ రావు, చందా మహేందర్, మాయ దశరథ, వైజయంతి, కౌన్సిలర్ బందారు స్వర్ణలత, రత్నపురం శ్రీశైలం, ఏనుగు సతీష్ రెడ్డి, ఎండి మహమ్మద్, తాదూరి కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోని పోరాడాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ పిలుపు




భువనగిరి, మర్చి 19 (జనంసాక్షి)

నైజం నియంతృత్వానికి వ్యతిరేకంగా, దోపిడికి , దొర తనానికి, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ఎదురునిలిచి పోరాడిన నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారిమని కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మని తెలిపారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నాటి దొరల ఆగడాలను అరికట్టాలని మహిళా లోకాన్ని చైతన్యం చేస్తూ బందూక్ పట్టి పోరాడిన గొప్ప వీరనారి మల్లు స్వరాజ్యం గారి పోరాట స్ఫూర్తిని, వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజా సమస్యలపై పోరాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ యండి జహంగీర్ పిలుపునిచ్చారు.

గురువారం సుందరయ్య భవన్, భువనగిరిలో అమరజీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం 4వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల చేసి ఘనమైన నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ గతంలో నైజం రజాకార్లు, దొరలు పరిపాలించిన విధంగా దేశంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పరిపాలన చేస్తున్నాయని అన్నారు. అవి పేద ప్రజల సంక్షేమం మరచి దేశ వ్యాప్తంగా మతోన్మాద బావ జాలాన్ని పెంచి పోషిస్తు ప్రజల మధ్యన విభజన తెస్తుందని విమర్శించారు. అదేవిధంగా అమెరికా చేస్తున్న యుద్ధం అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసే విధంగా ఉందని దీనిపై దేశ ప్రధాని కనీసం స్పందించక పోవడం ఏమిటని ప్రశ్నించారు. కామ్రేడ్ మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా, విబి జి రామ్ జి చట్టాన్ని వ్యతిరేకంగా , విద్యుత్ సమరన బిల్లు, విత్తన చట్టానికి వ్యతిరేకంగా గ్రామ గ్రామాన ప్రజలను సమీకరించి పోరాడాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు మహేష్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, సిపిఎం భువనగిరి మండల కార్యదర్శివర్గ సభ్యురాలు కొండమడుగు నాగమణి, చిన్నయ్య, ప్రభాకర్ రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన సర్పంచ్ నళిని



కనగల్లు, మార్చి 19 (జనం సాక్షి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి గూడులేని అర్హులైన నిరుపేదలకు మంజూరి ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా మండలంలోని తుర్కపల్లి గ్రామంలో పిల్లి ధనమ్మనిర్మించుకున్న ఇందిరమ్మ గృహప్రవేశాన్ని ఆ గ్రామ సర్పంచ్ కటికనేని నళిని వెంకటేశ్వరరావు లబ్దాలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నళిని మాట్లాడుతూ పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వలమదాసు ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి కలీం, వార్డు సభ్యులు బైరు కిరణ్, మాదాస్ గిరి, బొమ్మపాల అంజయ్య,మాజీ ఎంపీటీసీ లు నాగరాజు, రఘు, కాంగ్రెస్ మండల విభజన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, పగిళ్ల జాని, శంకర్, సత్యనారాయణ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాలలోకెల్లా అన్నదానం గొప్పది

## వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాద వితరణ



సూర్యాపేట(జనంసాక్షి):

అమావాస్య తిథి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104ఏ రీజియన్ 5 ఆర్సీ యామా సంతోష్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానమెంతో గొప్పదని అన్నారు. అన్నదానంతో ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని తెలిపారు. ఎన్నో వేల జన్మలకు గాని మానవ జన్మ ప్రాప్తించదని, అటువంటి జన్మనిచ్చిన మన పూర్వీకులను గుర్తుంచుకుని ప్రార్థించాలని పేర్కొన్నారు. అమావాస్య తిథి రోజున పితృ దేవతలకు పూజలు చేసి, వారిని స్మరించుకోవడం అన్ని విధాలుగా శుభాలను చేకూరుస్తుందని అన్నారు. ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి దాత ల సహకారం మరువలేనిదని అన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా స్వర్ణ కంచి జువెలరీ అండ్ టెక్స్ టైల్స్ వారి ఆధ్వర్యంలో ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐపిసి గుడుగుంట్ల విద్యాసాగర్, బిక్కుమల్ల కృష్ణ,సీనియర్ సిటిజన్ క్లబ్ అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ కలకోట లక్ష్మయ్య, భానుపురి సేవా బృందం శ్రీరంగం రాము, గుండా అశోక్, కందిబండ సూరయ్య,చందా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# యరుగండ్లపల్లిలో ఘనంగా ఉగాది వేడుకలు

## ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి..సర్పంచ్ సంతోష్ యాదవ్

మర్రిగూడ, మార్చ్ 19 (జనంసాక్షి)

పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని, యరుగండ్లపల్లి గ్రామంలో ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. సర్పంచ్ తో కలిసి, గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో స్థానిక హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి..సర్పంచ్ సంతోష్ యాదవ్



ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ కొత్త ఏడాదిలో గ్రామస్తులందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోశాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామం అభివృద్ధి పథంలో పయనించాలని, పాడిపంటలతో గ్రామం వర్ధిల్లాలని ఆయన భగవంతుడిని కోరుకున్నారు. అనంతరం గ్రామ కోటమైసమ్మ తల్లి ప్రాంగణంలో, పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పురోహితులు మంచన హరిబాబు శర్మ, మణి శర్మ గారు ఈ ఏడాది రాశి ఫలాలు, వర్ష సూచనలు మరియు గ్రహగతులను భక్తులకు వివరించారు. గ్రామమంతా పచ్చని తోరణాలు, ఆధ్యాత్మిక మంత్రోచ్చారణలతో ఉగాది శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలోమాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగన్ గ్రామ ఉపసర్పంచ్ చామకూర క్రిష్ణమ్మ , వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు గామ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కేటీఆర్‌ను కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన నోముల భగత్ కుమార్

హాలియా, మార్చి 19 జనంసాక్షి:

ఉగాది పర్వదినం సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం

హాలియా, మార్చి 19 జనంసాక్షి:

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని అనుమల మండలంలోని స్థానిక రామాలయంలో ఆలయ అర్చకులు వెంకటాచార్యులు, రమణ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా పరాభవ నామ సంవత్సరానికి సంబంధించిన ఫలితాలను అర్చకులు వివరంగా పఠించారు. నూతన సంవత్సరంలో ప్రజలకు శుభఫలితాలు కలగాలని, పంటలు సమృద్ధిగా పండాలని, సమాజంలో శాంతి, సౌఖ్యాలు నెలకొనాలని ఆకాంక్షించారు. పంచాంగ శ్రవణ కార్యక్రమంలో అనుమల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పంచాంగ శ్రవణాన్ని శ్రద్ధగా వినిపించారు. ఉగాది పండుగ మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, కొత్త సంవత్సరాన్ని ఆశలు, ఆకాంక్షలతో ఆహ్వానించే పర్వదినమని పాల్గొన్నవారు తెలిపారు.



# మల్లు స్వరాజ్యం జీవితం నేటి యువతకు ఆదర్శం

## పాలడుగు ప్రభావతి, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు

నల్లగొండ ప్రతినిధి,జనంసాక్షి:

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం జీవితం నేటి యువతకు ఆదర్శ ప్రాయమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ఉపాధ్య క్షురాలు పాలడుగు ప్రభావతి తెలిపారు. ఆమె నాల్గవ వర్ధంతి సందర్భంగా నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవనంలో ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ, దున్నేవాడికే భూమి కావాలి, వెట్టి చాకిరి నిర్మూలించాలి అనే లక్ష్యాలతో సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధురాలు మల్లు స్వరాజ్యం అని కొనియాడారు. అతి చిన్న వయస్సులోనే (సుమారు 13 ఏళ్ల వయసులో) ఉద్యమాల్లోకి ప్రవేశించి, మహిళల రక్షణ కోసం గెరిల్లా దళాలలో చేరి తుపాకి పట్టిన ధైర్యసాహసాల ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం సమయంలో నాటి సామంత వ్యవస్థ, జాగిర్దారీ విధానాలు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేసి పోరాటాలు నడిపారని తెలిపారు. ఈ ఉద్యమ ఫలితంగా సుమారు 10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంచబడగా, వేలాది గ్రామాలు జాగిర్దారుల, దేశముఖుల ఆధీనంలోనుంచి విముక్తి పొందాయని వివరించారు. ఈ పోరాటంలో వేలాది మంది అమరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని గుర్తుచేశారు. మల్లు స్వరాజ్యం వంటి మహనీయుల త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి సమాజ నిర్మాణానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ మేకల వర్ణ, ఐద్వా నాయకులు రమావత్ పార్వతి, లక్ష్మీ, నాగమణి, బబ్బి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ నేతలు, కాంగ్రెస్ పార్టీపై చేసినవి అసత్య ఆరోపణలు.!

- విరుచుకుపడ్డ కాంగ్రెస్ నేతలు
- ప్రశాంతంగా ఉన్న చండూరులో రాజకీయ చిచ్చు పెట్టవద్దు
- ఘర్షణలు తుమ్మలపల్లి జాతరలో జరిగిన పాత కక్షలు
- ఘర్షణలకు కారణం గత ఎన్నికల్లో బీఆర్ఎస్ కోసం పనిచేసిన వారే
- రిమాండ్ చేసిన 16 మందిలో 12 మంది బీఆర్ఎస్ కార్యకర్తలే
- కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదు
- కోమటిరెడ్డి సోదరుల అభివృద్ధిపై బురదజల్లొద్దు
- అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఈ కుట్రలు
- బీజేపీ-బీఆర్ఎస్ చీకటి పొత్తు పట్ట బయలు

**చండూరు, మార్చి 19 (జనంసాక్షి)**
మున్సిపాలిటీ కేంద్రంలో గత కొన్ని రోజులుగా చోటుచేసుకుంటున్న పరిణామాలు తీవ్ర రాజకీయ రంగు పులుముకున్నాయి. ఆదివారం జరిగిన ఘర్షణలకు కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని, అది పూర్తిగా వ్యక్తిగత గొడవ అని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ మేరకు. గురువారం రోజు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు విలేకరుల సమావేశం నిర్వహించి ప్రతిపక్ష బిజెపి, బిఆర్ఎస్ లపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ గొడవల్లో పోలీసులు రిమాండ్ చేసిన 16 మందిలో 12 మంది బీఆర్ఎస్ కార్యకర్తలేనని మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు ఆధారాలతో సహా వెల్లడించారు. నిందితులు గతంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో కలిసి ఉన్న ఫోటోలను మీడియాకు ప్రదర్శించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఒకటో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తేలుకుంట్ల రాజకుమారి కోసం పనిచేసిన వారే ఇప్పుడు గొడవలకు కారణం అని. తుమ్మలపల్లి జాతరలో జరిగిన పాత కక్షలను మనసులో పెట్టుకుని వారు గొడవ పడితే, దాన్ని కాంగ్రెస్‌కు ఆపాదించడం హాస్యాస్పదం" అని నేతలు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని నేతలు ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క వార్డు కూడా గెలిపించుకోలేని బీజేపీ నేతలు గంగిడి మనోహర్ రెడ్డి, నాగం వర్షిత్ రెడ్డిలు ఇక్కడకు వచ్చి రాజకీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. మునుగోడు నియోజకవర్గంలో శాసనసభ్యులుగా పోటీ చేస్తూ వస్తున్న గంగిడి మనోహర్ రెడ్డికి 10 నుండి 12 వేల ఓట్లు మాత్రమే పడుతున్న క్రమం చూస్తుంటే.. మునుగోడు నియోజకవర్గంలో బిజెపి పార్టీ ఎక్కడ ఉందని ఆయన ఎద్దేవా చేశారు. మునుగోడు నియోజకవర్గం నుండి గంగిడి మనోహర్ రెడ్డి వెళ్లిపోవాలని సొంత పార్టీ కార్యకర్తలే కోరుకుంటున్నారని అన్నారు. ప్రశాంతంగా ఉన్న చండూరులో రాజకీయ చిచ్చు పెట్టవద్దు అంటూ.. "ఖబడ్దార్ బీజేపీ నేతల్లారా..!" అని హెచ్చరించారు. పోలీసులు అధికార యంత్రాంగం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ కి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. దళిత యువకుడు గడ్డం




లోకేష్‌పై దాడి చేసిన వారిని వదిలేసి, బాధితులపైనే కేసులు పెట్టడం దారుణమన్నారు.
ఒక కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి కూడా ఈ గొడవల్లో పాల్గొని దాడులు చేసిన వీడియోలు తమ వద్ద ఉన్నాయని వెల్లడించారు. ఇసుక మాఫియా ముసుగులో అరాచకాలు చేస్తున్న దోటి కిరణ్ వెనుక ఉన్న శక్తులను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిలు పార్టీలకు అతీతంగా చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఈ కుట్రలు చేస్తున్నారని నేతలు వాపోయారు. వేలాది మందికి చూపునిచ్చిన కంటి వైద్య శిబిరాలను, అభివృద్ధిని విమర్శించే బీజేపీ నేతలకు కళ్లు కనిపించడం లేదని, కోమటిరెడ్డి సుశీలమ్మ కంటి వైద్య శిబిరంలో చికిత్స చేయించుకొమ్మని ఎద్దేవా చేశారు. అబద్ధపు ప్రచారాలు చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారు. చండూరులో తాము కొత్తగా మున్సిపల్ చైర్మన్ పదవిని దక్కించుకోవడాన్ని జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. రాజగోపాల్ రెడ్డి ని కానీ, కాంగ్రెస్ పార్టీని కానీ అనవసరంగా విమర్శిస్తే ఊరుకోబోమని, వాస్తవాలను గమనించి ప్రజలే వారికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు కటకం రమేష్, వాసు, మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న,పున్న ధర్మేందర్, కల్లెట్ల మారయ్య, భీమనపల్లి శేఖర్,ఐయితరాజు మల్లేష్, బ్రహ్మం, డీలర్ వెంకన్న ఇరి వెంకటేశం, గజ్జల కృష్ణారెడ్డి,లతీఫ్ ఖలీల్,జన్ను, వెంకన్న, దశరథ, ఐమద్, నాగరాజు,పందుల సత్యం,రవి,బోడ వెంకటేశం, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా

**భువనగిరి రూరల్, మార్చి 19 (జనంసాక్షి )**
భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి సొంత నిధులతో పేద ముస్లిం మైనారిటీ కుటుంబాలకు రంజాన్ తోఫా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో పేద 120ముస్లిం కుటుంబాలు ఎక్కువగా ఉండటం వల్ల వారు పండుగ రోజు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ వారి కుటుంబాలకు తోఫా అందించడం జరిగింది అన్నారు. అదేవిధంగా గ్రామంలో ఏ వర్గాల వారికైనా ఆపద వస్తే వారి వెన్నంటే ఉంటూ ఆ బాధను వారి భుజాలపై మోస్తూ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారు తెలిపారు. డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి గ్రామంలో పేద ముస్లిం మైనారిటీ కుటుంబాలకు వారి సొంత నిధులతో ఈ రంజాన్ తోఫాను అందిస్తున్నామని తెలుపుతూ గతంలో బిఆర్ఎస్ హయంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టే వారిని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రంజాన్ తోఫా గ్రామంలో ఒక్కరికి కూడా అందలేదని వారు విచారం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుస్తూ ఈ ముస్లిం కుటుంబాలకు ఈ రంజాన్ తోఫా అందిస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయడానికి కనిపించే ముస్లింలు రంజాన్ తోఫా అందించడానికి కనిపించరా అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామంలో గల ముస్లిం మహిళ ఆమె భర్త



చనిపోయిన తర్వాత తనకి ఉండడానికి ఇల్లు కూడా లేదని గమనించి వారికి సొంత నిధులతో దాదాపు లక్ష రూపాయలతో ఒక గృహాన్ని నిర్మించి రంజాన్ రోజు గృహప్రవేశం నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. గ్రామంలో ముస్లిం సోదరులకే కాకుండా హిందువులు అయినా ఇతర ఏ వర్గాల ప్రజలకైన ఎటువంటి సహాయానికైనా వారు ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, ఎస్కే గాలిబి యాకుబ్, బొమ్మరపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మి బాలరాజు, బిట్కూరు మహేష్, వరిగంటి మానస నాగరాజు, ఎస్కేహైమద్ మరియు మాజీ వార్డు మెంబర్స్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ ముస్లిం నాయకులు, ముస్లిం మైనారిటీ సోదరులు, మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అందరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలి

సూర్యాపేట(జనంసాక్షి):
ఉగాది తెలుగు సంవత్సరారంభాన్ని సూచించే ముఖ్యమైన పండుగ అని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మీధి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉగాది పండుగ సందర్భంగా వారి నూతన కార్యాలయం ను ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ ప్రజలకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం అందరి కుటుంబాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం విజయాలను నింపా లని, ప్రకృతి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం



సమృద్ధిగా పంటలు పండాలని రైతులు ఆనందంగా ఉండాలని అన్నారు. ఏడాదిలో కొత్త ఆశలు, కొత్త ఆశయాలతో అందరూ కలిసిమెలిసి, సంతోషంగా పండుగ ను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ గుణగంటి హేమసతీష్, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ప్రసాద్, కక్కిరేణి చంద్రశేఖర్, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు,వల్లాల శేఖర్, ప్రవీణ్, రవి, శోభన్, శివ, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

### ఆలయాల్లో పంచాంగ పఠనం నిర్వహించిన పురోహితులు

### పరాభవ నామ సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రజలు

**తుంగతుర్తి మార్చి 19 (జనం సాక్షి)**
తుంగతుర్తి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గురువారం తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని



పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రజలు వేకువజామునే తలంటి స్నానం చేసి తమ ఇళ్లను శుభ్రం చేసుకుని మామిడి తోరణాలతో అలంకరించారు, షడ్రుచులతో ఉగాది పచ్చడి తయారు చేసే సేవించారు, వేప పువ్వు, (చేదు) బెల్లం (తీపి) చింతపండు (పులుపు) ఉప్పు కారం మామిడికాయ (వగరు) మిశ్రమంతో చేసి పచ్చడి సేవించడంతో జీవితంలో లే కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని సందేశాన్ని ఇచ్చారు, పరాభవ నామ సంవత్సరానికి స్వాగతం పలికారు, సాయంత్రం ఆలయాల్లో ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దల సర్వక్షంలో పండితులు పంచాంగ శ్రవణం నిర్వహించారు, ఈ సందర్భంగా ఏ రాశుల వారికి ఎలాంటి ఫలాలు అందుతాయో చదివి వినిపించారు, మండలంలోని పలు ఆలయాలు వేకువ జాము నుండే భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, పండుగ సందర్భంగా గ్రామాల్లో సందడి నెలకొంది, పలువురు వ్యాపారులు, తమ పనిముట్లకు కంకణాలు కట్టి ప్రత్యేక పూజలు చేశారు, తమ ఇష్టదైవాలకు ఉగాది పచ్చడిని భక్షాలను నైవేద్యంగా సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు, ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉగాది పచ్చడిలోని షడ్రుచుల వలె జీవితంలో కూడా కష్టసుఖాలు సహజమని అన్నారు, పండుగలు మనకు ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవరుస్తాయని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు



# ఆంగ్ల సంవత్సరం వద్దు.. తెలుగు సంవత్సరం ముద్దు..





**మణుగూరు, మార్చి19 (జనంసాక్షి):** సనాతన హిందూ ధర్మం వారి ఆధ్వర్యంలో మణుగూరు అంబేద్కర్ సెంటర్ లో తెలుగు సంవత్సరం ఉగాది సందర్భంగా విసావజ్జుల శేషగిరి శర్మ చే ఉచిత పంచాంగం శ్రవణ కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మణుగూరు డి ఎస్పి రవీందర్ రెడ్డి, సిఐ నాగబాబు, సమితి సింగారం సర్పంచ్ మాధవరం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ముందుగా సరస్వతి దేవిని ప్రతిష్టించి అమృత కలశాన్ని స్థాపించి గణపతి పూజ నిర్వహించి ఉచిత పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఉగాది పచ్చడి పులిహోర మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు అందచేశారు. ప్రసాద దాతలుగా సప్తగిరి సూపర్ మార్కెట్ , మంచినీళ్లను సిరి వాటర్ ప్లాంట్ నరసింహారావు , మజ్జిగ వైష్ణవి మిల్క్ సహకరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవీందర్ రెడ్డి నాగబాబు సమితి సింగారం సర్పంచ్ మాధవ రావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,జొన్నలగడ్డ వెంకటేశ్వరావు రాపర్తి శ్రీహరి, వత్సవాయి రఘు ,ముత్యాల వెంకటేశ్వరరావు, పోతుగంటి నాగార్జున మిట్టకోల శ్యామ్, ఆటో డ్రైవర్లు మహిళలు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన నాయకులు కార్యకర్తలు





**మణుగూరు, మార్చి19 (జనంసాక్షి):** ఉగాది పండుగ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మణుగూరు మండలంలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందచేసి శ్రీ పరాభవ నామ సంవత్సరం పినపాక నియోజకవర్గంలో పాడి పంటలు ఆరోగ్య, ఆర్థిక అభివృద్ధి పథంలో నడిపించేలా మీ సహాయ సహకారాలను ప్రజలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు తదితరులు ఉన్నారు..

**ఎమ్మెల్యేకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన అధికారులు**

ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు పోలీస్ రెవిన్యూ శాఖ అధికారులు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మణుగూరు మండలంలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందచేసి శ్రీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అద్దంకి నరేష్, డీఎస్పీ రవీందర్ రెడ్డి, సి ఐ పాటి నాగబాబు ఎస్ ఐ శ్రావణ్ కుమార్ తదితరులు ఉన్నారు..



# ఈద్గా పనుల పరిశీలన

**ఖమ్మం టౌన్ (జనంసాక్షి)**

నేలకొండపల్లి మండలం ముజ్జు గూడెం గ్రామంలో ఈద్గా స్థలం నిర్మాణ పనులను రాజ్యాంగ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాధక్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా సాదిక్ అలీ మాట్లాడుతూ రెండు ఎకరాల స్థలంలో మసీదు పక్కనే ఈద్గా స్థలం ఉండడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ స్థలం అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. నేలకొండపల్లి రాజ్యాంగ పరిరక్షణ వేదిక అధ్యక్షులు షేక్ సుభాన్ పాలేరు బాధ్యులు నజీరుద్దీన్,షేక్ అబ్దుల్లా, రాజ్యాంగ పరిరక్షణ వేదిక బుజ్జి గూడెం అధ్యక్షులు షేక్ ఖాజా మియా,మజీద్,సదర్‌యఖుబ్,షబ్బీర్‌చాంద్‌తదితరులుపాల్గొన్నారు.



# అర్చకులకు పండిత సత్కారం

**కనగల్లు, మార్చి 19 (జనంసాక్షి)**

ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో పనిచేస్తున్న అర్చకులకు (ఉగాది పండుగ) శ్రీ పరాభనామ సంవత్సర పురస్కరించుకొని ఆలయ కార్యనిర్వాన అధికారి అంబటి నాగిరెడ్డి పండిత సత్కారం నిర్వహించి శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అర్చకులు నూతన పంచాంగాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నాగోజు మల్లాచారి, చిలకమర్రి శ్రవణ్ కుమార్ ఆచార్యులు, గాదే ఉమామహేశ్వరరావు, ఫణి కుమారాచార్యులు, శ్రీనివాసాచార్యులు, దామోదర్ రావు, అవాయి కుమార్, నాగరాజు, సిబ్బంది కుసం ఉపేందర్ రెడ్డి,రాజు, సిహెచ్ శ్రీకర్ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.





# రంజాన్ తోపా కిట్ల పంపిణీ చేసిన కిరణ్ రెడ్డి

**వలిగొండ, మార్చి 19( జనంసాక్షి)**

మండలంలోని మొగిలిపాక గ్రామంలో ముద్దసాని కిరణ్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 70 ముస్లిం కుటుంబా సభ్యులకు శ్రీ మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జడిగే బుచ్చయ్య యాదవ్,ఉప సర్పంచ్ షేక్ సైదులు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు భీమనబోయిన బిక్షపతి,పాలసంగం చైర్మన్ మద్దిపాండు రెడ్డి,మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య,మాజీ ఎంపీటీసీ రమేష్,మాజీ పాల సంఘం మాజీ చైర్మెన్ లు పబ్బు సత్తయ్య,జక్క ఇంద్ర రెడ్డి,మర్ల నర్సింహా,వార్డు సభ్యులు పబ్బు వెంకటేష్,మచ్చ అండాలు, పబ్బు శిరీష బాలకృష్ణ,మచ్చ సునీత స్వామి, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మసీదులకు 'ఇఫ్తార్' నిధుల పంపిణీ



**దమ్మపేట మార్చి 19 (జనంసాక్షి):** ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం మంజూరు చేసిన ఇఫ్తార్ విందు నిధులను గురువారం దమ్మపేట మండలంలోని వివిధ మసీదుల కమిటీలకు అందజేశారు. మండలంలోని ఏడు ప్రధాన మసీదులకు కలిపి మొత్తం రూ.75,000 నిధులు విడుదలయ్యాయి.స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో.రెవెన్యూ ఇన్‌స్పెక్టర్(ఆర్ఐ)చేతుల మీదుగా ఈ నిధులను మసీదు కమిటీ ప్రతినిధులకు పంపిణీ చేశారు.మండల పరిధిలోని దమ్మపేట, మందలపల్లి, ముష్టిబండ,పట్వారీగూడెం, మొద్దులగూడెం.గణేష్‌పాడు,మొండివర్రే మసీదు కమిటీకి సుమారు రూ.10,714 చొప్పున నిధులు అందజేసినట్లు అధికారులు వెల్లడించారు.రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసేందుకు ఈ ఆర్థిక సాయం ఎంతోదోహదపడుతుందని మసీదు కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ మసీదుల కమిటీ అధ్యక్షులు షేక్ షబ్బీర్, షేక్ షుకూర్,షేక్ రషీద్,అహ్మద్ జానీ,హనీఫ్, అజీమ్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా గ్రామాభివృద్ధి చేస్తాం : గాదె రామారావు

## ఘనంగా పరాభవ నామ సంవత్సరం ఉగాది సందర్భంగా రామకృష్ణాపురంలో పంచాంగ శ్రవణం



**చింతకాని, మార్చి 19 (జనంసాక్షి)** పరాభవ నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని చింతకాని మండలం రామకృష్ణాపురం గ్రామంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గాదె నాగలక్ష్మి రామారావు ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.కార్యక్రమం ప్రారంభంలో వేద పండితుడు భరత్ గణపతి పూజ నిర్వహించి నూతన సంవత్సరానికి శుభారంభం కల్పించారు. అనంతరం పరాభవ నామ సంవత్సర విశేషాలను వివరించి, గ్రామానికి సంబంధించిన ఆదాయం?వ్యయాలు, వ్యవసాయ పరిస్థితులు, పంటల దిగుబడులపై విశ్లేషణాత్మకంగా వివరించారు. ఈ సంవత్సరం సమతుల్య ఫలితాలను అందించే సంవత్సరంగా పంచాంగంలో పేర్కొనబడిందని తెలిపారు.వర్షపాతం మోస్తరు స్థాయిలో ఉండవచ్చని పేర్కొంటూ రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే అన్ని రాశుల వారికి సంబంధించిన ఫలితాలను వివరంగా తెలియజేస్తూ వ్యక్తిగత, కుటుంబ, వృత్తి రంగాల్లో ఎదురయ్యే అవకాశాలు, సవాళ్లపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు ఆసక్తిగా పంచాంగ శ్రవణాన్ని వీక్షించడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ గాదె రామారావు మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా నిస్వార్థంగా పనిచేస్తూ గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు. పరాభవ నూతన సంవత్సరంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రతి కుటుంబానికి మేలు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామమాజీ సర్పంచ్ తిరుపతి గోవిందరావు, గ్రామ పెద్దలు తూము వెంకటేశ్వర్లు, తూము కోటేశ్వరావు, గాదే సత్యం, గాదే వెంకటేశ్వర్లు, పిన్నెల్లి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలు పరస్పరం ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా విడుదలతో అభిమానుల సందడి

**సూర్యాపేట(జనంసాక్షి):**
ప్రముఖ సినీ హీరో పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా ఉగాది పండుగ కానుకగా గురువారం ఘనంగా విడుదలైంది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని నవ్య థియేటర్ వద్ద 28వ వార్డు కౌన్సిలర్ సంద్రపాటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వచ్చిన ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం ఉగాది కానుకగా విడుదలైనట్లు తెలిపారు.గబ్బర్ సింగ్ సినిమా తర్వాత వీరి కలయికలో వచ్చిన చిత్రం కావడంతో అభిమానులు ఆనందంగా ఉన్నట్లు తెలిపారు.థియేటర్ల వద్ద భారీ సంఖ్యలో అభిమానులు చేరి సంబరాలు జరుపుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బైరు వెంకన్న, ఎల్గూరి రాంబాబు, సంద్రపాటి వర్షిత్ కుమార్, తప్పెట్ల అజయ్, కెవి నాయుడు, శ్రీనివాస్, తాటి నరసయ్య, వెంకన్న, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భూవివాదం వేధింపులు భరించలేక వ్యక్తి ఆత్మహత్య

**ఆరు సంవత్సరాలుగా కేసులు, బెదిరింపులు..**
**సుసైడ్ నోట్‌లో తీవ్ర ఆరోపణలు**



**భూదాన్ పోచంపల్లి, మార్చి 19 (జనం సాక్షి):**
**భూవివాదంతో** నెలకొన్న మానసిక ఒత్తిడిని తట్టుకోలేక ఓ వ్యక్తి ఆత్మహత్య కు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం? బోదాసు శ్రీనివాస్ (38), తండ్రి యాదయ్య, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం అన్నోజిగూడ సూర్యనగర్ కాలనీలో నివసిస్తూ శామీర్‌పేట్‌లోని సాయి లైఫ్ సైన్సెస్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. స్వస్థలం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దంతూరు గ్రామం.దంతూరు గ్రామంలోని తన వ్యవసాయ భూమిపై కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కొందరు భూ కబ్జాదారులు తప్పుడు సాక్ష్యాలు సృష్టించి కోర్టులు, పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. గత ఆరు సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ వివాదంతో మానసికంగా తీవ్రంగా బాధపడుతున్న శ్రీనివాస్, మార్చి 19 తెల్లవారుజామున తన నివాసంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మరణానికి ముందు తన బాధలను వివరిస్తూ సుసైడ్ నోట్ రాసినట్లు సమాచారం. భూమి వివాదంలో భాగంగా పలువురు వ్యక్తులు తనను మానసికంగా వేధించి, బెదిరింపులకు గురిచేశారని అందులో పేర్కొన్నట్లు తెలిసింది. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బంధువులు డిమాండ్ చేశారు.



## మానవత్వం చాటిన ప్రజాప్రతినిధులు

### అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**భువనగిరి టౌన్, మార్చి 19(జనంసాక్షి)**
మున్సిపల్ పట్టణ పరిధిలోని 23వ వార్డు ఇందిరానగర్‌కు చెందిన పల్లె పద్మ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అక్కడికి చేరుకుని మృతురాలి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో భాగస్వాములై మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించారు.వారి వెంట వార్డు ప్రజలు, స్థానిక నాయకులు బండారు రవి వర్ధన్, గోపి బాబు, బర్రె క్రాంతి, కసరబోయిన సాయికుమార్, భూషపాక యాదగిరి తదితరులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా నిలిచారు.

## పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు

### పంచాంగ శ్రవణంతో నూతన సంవత్సరానికి శుభారంభం



**భువనగిరి టౌన్,మార్చి19 (జనంసాక్షి)**
భువనగిరి పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పచ్చల కట్ట సోమేశ్వర ఆలయంలో పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా సంప్రదాయబద్ధంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ నేతృత్వంలో పంచాంగ శ్రవణం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, వార్డు కౌన్సిలర్ తోటకూర విజయలక్ష్మి వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్ నాకోటి నాగు, చల్లగురువుల రఘుబాబు, ఆలయ మాజీ చైర్మన్ దేవరకొండ నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. నూతన సంవత్సరంలో భువనగిరి పట్టణం మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, శాంతి-సమృద్ధులు కలగాలని ఆకాంక్షించారు.



## మడుగులపల్లిలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది ఉత్సవాలు

### హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి :జాన్ రెడ్డి పిలుపు

**మడుగులపల్లి, మార్చి 19 (జనంసాక్షి):**
మడుగులపల్లి మండల పరిధిలోని చెరువుపల్లి గ్రామంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో శ్రీ పరాభావ నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ ఖండ కార్యవాహ తుమ్మలగోటి వేణు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ మడుగులపల్లి మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఇటికాల జాన్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ఉగాది పండుగ ప్రతీక అని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ దేశభక్తిని, క్రమశిక్షణను పెంపొందించడంలో అగ్రగామిగా నిలుస్తోందని కొనియాడారు. నూతన సంవత్సరంలో హిందూ సమాజం మరింత ఐక్యంగా ఉండి, ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం స్వయంసేవకులందరికీ ఉగాది పచ్చడిని పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి, సంఘ్ మరియు బీజేపీ నాయకులు జూలకంటి భూపాల్ రెడ్డి, గడ్డం జలంధర్ రెడ్డి, ఇటికాల రాజశేఖర్ రెడ్డి, కట్ట మహేష్ రెడ్డి, నెర్మటి సంతోష్ రెడ్డి, బుర్రి పండు రెడ్డి, జయవర్ధన్ రెడ్డి, శివాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఉగాది పర్వదినాన 45 ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

**హాలియా, మార్చి 19 జనంసాక్షి:**
ఉగాది పండుగ శుభ సందర్భంగా హాలియా మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను గృహప్రవేశ కార్యక్రమంతో గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు గృహవసతి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సురక్షిత నివాసాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఉగాది పర్వదినాన గృహప్రవేశాలు జరగడం లబ్ధిదారులకు మరింత ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మొత్తం 45 ఇళ్ల గృహప్రవేశాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, మున్సిపాలిటీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఉప చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, పట్టణ ప్రణాళిక విభాగం అధికారి, 2వ వార్డు కౌన్సిలర్ సలహాదారు నకిరేకంటి సైదులు, 3వ వార్డు కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ కడమంచి ప్రమీల, 5వ వార్డు కౌన్సిలర్ చిట్టిపోలు శ్రీదేవి, 8వ వార్డు కౌన్సిలర్ గౌహర్ జబీన్, 9వ వార్డు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు, 10వ వార్డు కౌన్సిలర్ సలహాదారు పిల్లి ఆంజనేయులు, 11వ వార్డు కౌన్సిలర్ డి. ప్రసాద్ బాబు, 12వ వార్డు కౌన్సిలర్ సలహాదారు ఎడవల్లి రంజిత్, గృహనిర్మాణ శాఖ అధికారులు, వార్డు అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక పెద్దలు, సిబ్బంది, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మున్సిపాలిటీ, గృహనిర్మాణ శాఖ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేశారు.

## నాంపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా ఉగాది పండగ ప్రతి గ్రామంలో పంచాంగ శ్రవణము కార్యక్రమం

**నాంపల్లి,మార్చి 19 (జనం సాక్షి)**
మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగ ఘనంగా జరుపుకున్నారు. విశేషంగా దేవతారాధన,దైవ దర్శనాలు,వాహన పూజలు, ఉగాది ప్రత్యేక షడ్రుచుల పచ్చడి, పిండి వంటలు, సాయంత్రం దేవాలయాల ప్రాంగణాల్లో వేద పండితులచే గ్రామ పెద్దల సమక్షంలో పంచాంగ శ్రవణ కార్యక్రమాలు జరిగాయి, ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ పరాభవనామ సంవత్సరంలో తమ తమ జాతకంలో పంచాంగ రీత్యా ఎలా ఉంది అని పంచాంగ కర్తలను అడిగి తెలుసుకున్నారు, ఆలాగే ఈ సంవత్సరం దేశ, రాష్ట్ర కాలమాన పరిస్థితులు ఎలా ఉన్నాయి,రాజకీయ, పరిపాలన ఎలా ఉండబోతుంది, పాడిపంటలు ఎలా పండుతాయి, వ్యాపారుల, ఉద్యోగులకు ఎలా ఉంటుందో వారి వారి ఆదాయ, వ్యయ, రాజపుజ్యం, అవమానాలు ఎంత ఉన్నాయి వాటి వలన జీవితం మీద పడే ప్రభావం గురించి తెలుసుకున్నారు.



పంచాంగ శ్రవణ కార్యక్రమాలు స్వాములవారి లింగోటం గ్రామంలో సర్పంచ్ ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, తుంగపాడు గ్రామంలో సర్పంచ్ కడారి శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు